# మబ్బుతెరలు



నిండుపౌర్ణమి! పూర్ణచంద్రుడు తివలేని సౌందర్యంతో మిలమిలా మెరిసిపోతున్నాడు. తన సౌందర్య కిరణాలను 'వెన్నెల'రూపంలో మానవాళికి అందచేస్తూ క్రొత్త పెళ్ళికొడుకులా అత్తవారు నిర్మించిన 'ఆకసం' అనే పందిరిక్రింద 'మబ్బు' అనే మంటపంలో ఠీవిగా హుందాగా కూర్చున్నట్లు నీలాకాశంలో నిశ్చలంగా, దేదీప్యమానంగా వెలిగిపోతున్నాడు. శోభనం గదిలో తమకోసమై నిరీక్షిస్తున్న వరుని దగ్గరకు వెళ్ళలేక వెళ్ళలేక వెళ్తున్న నవవధువుల్లా తారలు చంద్రుని చుట్టూ సిగ్గుగా చేరసాగాయి. యింతటి మనోహరమైన వెన్నెలను విన్నడూ వృధా పోనివ్వని మాధవరావు—శాంతిప్రియలు ఈరోజు అలవాటుకి విరుద్ధంగా చేరోపత్రిక పట్టుకొని బద్ధశత్రువుల్లా ఆమడదూరంలో పడకలపై వాలారు.

"పెళ్ళయి ముచ్చటగా సంవత్సరమయినా కాలేదు. అప్పుడే మొగుడంటే మోజు తీరిపట్లుంది ప్రియకు!' వెన్నెల వెన్నలా ఏ అనుభవమూ పంచకుండా కరిగిపోతూంటే ఉండబట్టలేక, మాధవరావు స్వగతంగా అనుకొంటూ శాంతిప్రియ వంక ఓరగా చూస్తూ పత్రిక పేజీలు తిప్పసాగాడు.

'విషయసూచిక'లో 'ఎడారి పువ్వులు' అన్న కథ చూచి 'ఆహా!' ఎంత చక్కటి పేరు. పేరే యింత భావగర్భితంగా ఉంటే కథ మరెంత బాగుంటుందో? అయినా కథా రచయిత ఎవరో?' అనుకొంటూ మాధవరావు ఆత్రంగా పేజీలు తిప్పాడు, క్రింద తాటికాయంత అక్షరాలతో 'పల్లవి' అన్న పేరు చూచి మాధవరావు సంతోషంతో ఎగిరి గంతేసినంత పనిచేసాడు. 'యింత బ్రహ్మాండమయిన పేరు 'పల్లవి'కి తప్ప మరెవ్వరికి తడుతుంది?. మాధవరావు మొఖం ఆనందంతో చింకి చేటంతయింది. ఆ సమయంలో అంతవరకూ బాధపెట్టిన పండు వెన్నెల కానీ, పెంకి పెళ్ళామే అయినా కొత్త పెళ్ళామయిన శాంతిప్రియగానీ మాధవరావుకు గుర్తు రాలేదు.

'ప్రియా! ఈ 'ఎడారి పువ్వులు' కథ చదివావా? ఎక్సలెంట్ స్టోరీ అనుకో!' మొదటి పేరా పూర్తిగా చదివాడో లేదో, అప్పుడే పూర్తి కథ చదివేసిన వానిలా మాధవరావు కామెంట్ చేస్తూ – గుండెల్లో

పొంగి పొర్లుతున్న ఆనందాన్ని అర్ధాంగితో పంచుకోబోయాడు.

మాధవరావు అంత సంతోషంతో తల క్రిందులవుతున్నా శాంతిప్రియ ఆశ్చర్యంతో కన్నెత్తి చూచిన పాపాన పోలేదు. అసలు శాంతిప్రియ ఈ లోకాన ఉన్నట్లు కనపడ లేదు మాధవరావుకి. అరమోడ్పున కన్నులతో, సన్నని చిరునవ్వులు మొఖంనిండా పరుచుకొని పత్రికను సీరియస్‌గా పఠిస్తున్న భార్యామణిని చూచి మాధవరావు ఉస్సూరుమన్నాడు.

'హుం! ఈవిడగారికి ఎంతసేపూ ఆ 'పంకజ్' రచనలుంటే చాలు, తిండీ నిద్రా ఏం ఖర్మ? మొగుడుకూడా అక్కర్లేదు' తన అభిమాన రచయిత్రి అయిన 'పల్లవి' కలంనుండి వెలువడిన సరిక్రొత్త కథానికగూర్చి చెప్తూంటే శాంతిప్రియ ఏ మాత్రం యింటరెస్టు కనపర్చక పోవటంతో మాధవరావు మనసులోని అక్కసునంతా వెళ్ళగక్కాడు. ఆ తరువాత శాంతిప్రియపై బోల్డు కోపం తెచ్చుకొన్నాడు. కానీ, మధ్యపేజీలలో ముచ్చటైన బొమ్మలతో సింగారించుకొన్న 'ఎడారి పువ్వులు' మాధవరావు కోపాన్ని ఒక్కసారి హరించి వేసాయి. శాంతిప్రియను ఎన్నో అనాలనుకొన్న మాధవరావు మరునిముషం ఆ సంగతే మర్చిపోయి 'ఎడారిపువ్వుల'లో ఒదిగి పోయాడు.

'ఆహా! బ్రహ్మాండమయిన సెంటిమెంటల్ స్టోరీ! రియల్లీ వర్త్ రీడింగ్!'

ఆనంద పారవశ్యంలో మునిగి తేలుతూ మాధవరావు చేస్తున్న కామెంట్స్‌కి శాంతిప్రియ మండిపడింది.

'సింప్లీ మార్వలెస్!' 'పల్లవి'గారి రచనముందు ఏయితర రచన నిలబడగలదు?' భార్యామణి తనని కొరకొరా నమిలి మింగేసేలా చూస్తూందని తెలియని మాధవరావు నిరాటంకంగా కామెంట్స్ పాస్ చేస్తూనే ఉన్నాడు. 'పల్లవి' ప్రశంసాస్తోత్రం చేస్తున్న భర్తవంక మిర్రిమిర్రి చూస్తూ 'మీ వెధవ కామెంట్స్‌తో నన్ను డిస్టర్బ్ చేయక, ఆ ప్రక్కగదిలోకి వెళ్ళి ఆవిడగారి పేరు యిష్టం వచ్చినన్నిసార్లు జపం చేయండి. అప్పుడు మిమ్మల్ని అడిగేవాళ్ళు ఉండరు!' శాంతిప్రియ కోపాన్ని నిగ్రహించుకోలేక పోయింది. శాంతిప్రియ చేసిన హెచ్చరిక



కంఠశోషగానే మిగిలిపోయింది తప్ప ఒక్క అక్షరం ముక్కకూడా మాధవరావు మనసులో దూరలేదు. ప్రక్కన పత్నీరత్నం అగ్గిమీద గుగ్గిలంలా మండిపడుతోందన్న సంగతి, పాపం! ఆ అమాయకుడికి తట్టనే లేదు.

'హేట్స్ ఆఫ్ టు పల్లవి! ఆ శైలి, ఆ సంభాషణ, ఆ పదలాలిత్యం, ఆ ముగింపు అద్భుతం!' కథ పూర్తిచేసిన మాధవరావు పత్రికను టేబిల్‌మీద పడేస్తూ శాంతిప్రియను మరింత ఉడికించటానికి గాను 'ఆ వెధవ 'పంకజ్' రచనల్లో వెరైటీనే ఉండదు. వైవిధ్యంలేని పాత్రలు, పసలేని కథావస్తువుతో మహా 'బోర్ కొట్టించేస్తాడు' చివరిమాటను వత్తి పలుకుతూ పడకమీద నడుం వాల్చాడు.

పంకజ్ అన్నమాట చెవినపడగానే మాధవరావు ఊహించినట్టు శాంతిప్రియ పడుకున్నదల్లా దిగ్గున లేచి కూర్చుంది. 'పంకజ్'ని ఎవరైనా మాట్లాడితే శాంతిప్రియ యిసుమంతైనా సహించలేదు. తనని ఎవరో, అనరానిమాట అన్నట్టుగా బాధపడుతుంది. కోపంతో బుసలు కొడుతుంది. అన్నవారు లేచిన ముహూర్తం మంచిది కాకపోతే శాంతిప్రియ వారిని ఒక లెంపకాయతో సత్కరించటం కూడా కద్దు! అంతేగాక 'ఛీ ఛీ! మీలాంటి కంపు నోళ్ళల్లో 'పంకజ్' అన్న పేరు నానిపోతూ అపవిత్రమయిపోతూంది. అసలు ఆ పేరు ఉచ్చరించేందుకైనా మీకు అర్హత ఉందా అంట? ఎన్ని జన్మలెత్తితే మీకా మహానుభావుని కథల్లోని మాధుర్యం అర్థం అవుతుంది?' అంటూ ఎదుటివారు మాట్లాడటానికి కూడా అవకాశం యివ్వక హడలెత్తించి పారేస్తుంది.

అలాంటిది మాధవరావు చేసిన ఈ ఘోరావమానాన్ని శాంతిప్రియ ఎలా సహిస్తుంది? 'మాధవరావు! ఆఫ్టరాల్ నాకు తాళి గట్టిన ఓ హంబుల్ క్రీచెర్, 'పంకజ్'ను విమర్శించటమేమిటి? గ్రేట్ యిన్‌సల్ట్!' కుతకుతలాడిపోయింది శాంతిప్రియ.

'ఏం బుజ్జిబాబూ! పంకజ్ రచనల్లో వెరైటీ ఉండదా?' సాగదీస్తూ హేళనగా అంటూ శాంతిప్రియ 'ఆ పల్లవి రచనలను యిష్టపడటంతోనే తెలుస్తూంది మీ ఛీప్ టేస్ట్!' ఈసడించి పారేసింది.

'హతోస్మి! నన్ను బ్రతిమలాడి, తన వాళ్ళతో కాళ్ళు కడిగించజేసి, స్వయానా నా చిటికెనవేలు పట్టుకొని ఏడడుగులు నడిచిన శాంతిప్రియ నా పూర్వాశ్రమంలోని పేరుతో పిలుస్తుందా?' మాధవరావు ఆశ్చర్యపోయాడు. 'ప్రేమించుకొనే రోజుల్లో మాటేమో గానీ, పెళ్ళయిన తరువాత ప్రియ ఎప్పుడూ యింత అందంగా యింత క్యూట్‌గా పేరెట్టి పిలువ లేదు.' మాధవరావు చాలా ఆనందపడ్డాడు. కానీ యిప్పుడు ఆనందపడాల్సిన సమయం కాదని తెలిసి ఆగ్రహం కొని తెచ్చుకొనే లోపల 'ఏంటలా నోరు వెళ్ళబెట్టి చూస్తున్నారు? నేనన్న మాట సమంజసంగా లేదా? మీ రసలు నోటిస్ చేసారో లేదో, 'పంకజ్' రచనలను యిమిటేట్ చేయటం తప్ప ఆ పల్లవికి మరొకటి చేతకాదు. ఎంతసేపూ ఎంగిలి డైలాగులు మాత్రం గుప్పించమంటే మహా నేర్పుగా గుప్పిస్తుంది.' శాంతిప్రియ హేళనగా అంది.

'పోనీలే! ఏదో అనుకొంటూంటే 'పల్లవి'ని మరీ డీగ్రేడ్ చేసేస్తుంది ప్రియ.' మాధవరావుకు నిజంగా ఈసారి కల్తీలేని కోపం వచ్చేసింది. రెండేళ్ళ లెక్చరర్ జీవితం సంపాదించిపెట్టిన అనుభవంవల్ల పొంగుతున్న కోపాన్ని ఏమాత్రం ప్రదర్శించకుండా సౌమ్యంగా అన్నాడు. 'చూడు ప్రియా! దేని గురించైనా డిస్కస్ చేసేటప్పుడు, మంచీ, చెడూ రెండూ చూడాలి. ఎప్పుడూ ఒక్క దృక్పథంతో ఒకే కోణం నుంచి చూడగూడదు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళన్న స్వభావం యిటువంటి సమయాల్లో మనిషికి ఉండకూడదు. 'పంకజ్' నీ అభిమాన రచయిత అయినంత మాత్రాన నాకు కావాలని లేదుగా! పైగా...'

'ఆ మాత్రం తెలుసు గదా! పల్లవి మీ అభిమాన రచయిత్రి అయినంత మాత్రాన నేనూ ఆవిడ ప్రశంసాస్తోత్రం చెయ్యాలన్న రూల్ లేదుగా.' భర్త మాటలను మధ్యలోనే అందుకొంటూ కరిచినట్లుగా మాట్లాడింది శాంతిప్రియ. పది నిముషాల క్రితం శాంతిప్రియ మొఖంలో కదలాడిన కోపరేఖలు మాయమయి

యువ్వాడు ప్రశాంతంగా ఉంది. స్వరం కూడా అంత తీవ్రంగా లేకపోవటంతో మాధవరావు రిలీఫ్‌గా నిట్టూర్పు విడిచాడు. తలక్రింద చెయ్యి పెట్టుకొని చుక్కల్ని లెక్కిస్తూ వెల్లకిలా పడుకొన్నాడు.

శాంతిప్రియ తన మౌనాన్ని కాస్త అటుగా లాక్కుంటూ మాధవరావు నుద్దేశించి 'టైమెంతయింది!' అని అడిగింది మామూలుగా!

'తొమ్మిదింపావు!' సమాధాన మిచ్చిన మాధవరావు చిన్నపిల్లలా అలిగి పడుకొన్న శాంతిప్రియను చూసి గట్టిగా నవ్వాడు. శాంతిప్రియ మొఖం ముడుచుకొంటూ అటు ప్రక్కకి తిరిగింది.

'పిచ్చి శాంతీ! నేనేమన్నానని అలా



మాత్రంగా జరిగిపోయావు? నువ్వే అన్నని మాటలన్నావు! మళ్ళీ నువ్వే అనవసరంగా బాధపడుతున్నావు!' మనసులోనే భార్యపట్ల జాలి చూపించాడు. చల్లగాలి అలలుగా తేలి వస్తోంది. బాల్కనీ ప్రక్కగా పాకిన సన్నజాజి తీగ మధురమైన సువాసనలను వెదజల్లుతోంది. హఠాత్తుగా మాధవరావు మనసులో ఒక చిలిపి ఆలోచన బయల్దేరింది. ప్రియను మరి కాస్త ఆట పట్టించాలనుకొంటూ మాధవరావు కూడా ప్రక్కకి ఒత్తిగిల్లాడు.

భర్త ఆరాధనా పూర్వకంగా తనవైపే చూస్తూంటే శాంతిప్రియ తన తొందరపాటుకి బాధపడింది. అయినా, సహజంగా కాస్త పెంకి స్వభావం కావటం మూలాన మాధవరావు పిలిచేదాకా సరసకు వెళ్ళకూడదనుకొంది. భర్త ఎప్పుడు పిలుస్తాడా, ఎప్పుడు దాపుకి వచ్చి అతని కౌగిలిలో ఒదిగిపోవాలా!' అని నిరీక్షిస్తూ తేలిపోతున్న తెలిమబ్బులను చూస్తూ పడుకొంది.

'ప్రియా!' మాధవరావు పిలిచాడు. 'ఆ మంచాన్ని కాస్త ఇలా జరుపుకో!'

శాంతిప్రియ బెట్టుసేరిగానే మంచాన్ని లాపి కూర్చుంది, మూతి బిడాయించుకొని.

'చూడు ప్రియా! రేపు నీకు హఠాత్తుగా 'పంకజ్ కనిపించాడనుకో! ఏం చేస్తావు?'

# విడిన మబ్బు తెరలు

భార్య కళ్ళల్లోనే జవాబు వెదకటానికి ప్రయత్నించాడు మాధవరావు.

'భర్త తనను పిలిచి, లాలించి, 'పంకజ్' గొప్పవాడు అని ఒప్పుకొని నీదే గెలుపు ప్రియా!' అంటాడనుకొన్న శాంతిప్రియకు నిరాశే ఎదురైంది. తన ఆశ ఫలించనందుకు వెంటనే కోపం తెచ్చుకుంది మళ్ళీ!

'తమ అభిమాన రచయిత కనపడగానే అందరాడపిల్లలూ ఏంచేస్తారో, నేనూ అదే చేస్తాను' అనహనంగా జవాబిచ్చింది శాంతిప్రియ.

'స్పెసిఫిక్ అయిన జవాబు కావాలి. కాస్త విపులీకరించకూడదూ?' శాంతిప్రియ ఏం సమాధానమిస్తుందోనని ఆత్రంగా ఎదురుచూడసాగాడు మాధవరావు. భర్తను ఓసారి అనుమానంగా చూస్తూ ఏదో దృఢ నిశ్చయానికి వచ్చినట్లు శాంతిప్రియ 'ఏముంది! ఆయన్ని కళ్ళతోనే ఆరాధిస్తూ, మనసులోనే పూజించుకొంటూ, ఆయన పలుకులకై తపిస్తూ నేను మీ అభిమాన పాఠకుల్లో మొదటిదాన్ని అంటాను' మాధవరావుని రెచ్చగొట్టటానికి కావాలనే అలా జవాబిచ్చింది.

'ఔరా! రచయితలంటే ఆడపిల్లలకు యింత గ్లామరుందా?' మనసులోనే ఆశ్చర్యపోతూ 'అది సరే ప్రియా!' అంటూ మాధవరావు లేచి కూర్చుని తిరిగి మొదలు పెట్టాడు. 'నీ అందమైన కళ్ళతో ఆయన్ని అలా చూస్తే ఇస్సైపోడు?'

'అందరూ మీలాగా చంచల స్వభావులై ఉండరు!' శాంతిప్రియ కసిగా అన్న మాటలను ఏమాత్రం కేర్ చెయ్యకుండా మాధవరావు తన మామూలు ధోరణిలో సాగిపోయాడు—

'ఒకవేళ ఆ 'పంకజ్' ముదిరిపోని బ్రహ్మచారి అయితే, 'ప్రియా నీతోనే నా జీవితం, నువ్వు లేకపోతే నా ఊపిరి గడ్డకట్టేస్తుంది' అంటూ తను వ్రాసే కథల్లోని ప్రేమ డైలాగులన్నీ ఏకరువు పెట్టి పెళ్ళి చేసుకోమని ప్రాధేయపడ్డాడనుకో, అప్పుడు నువ్వు అతనితో పెళ్ళికి అంగీకరిస్తావా?'

మాధవరావు ధోరణి శాంతిప్రియకు చాలి లేచిన కొట్టాలన్నంత కోపం తెప్పించింది. కాని చూస్తూ చూస్తూ భర్తకు ఆ సత్కారం జరపలేక నిస్సహాయురాలైన శాంతిప్రియ కోపం ఆకారణంగా శ్రీధర్ వైపుకి మళ్ళింది.

'ప్చ్! నాకా అదృష్టం కూడానా? నిండా యిరవైరెండేళ్ళు నిండకముందే మా అన్నయ్య నాకు పెళ్ళి చేసేశాడు. రాస్కెల్, లైను క్లియర్ అయితే తాను ప్రేమించిన రాధను వెంటనే పెళ్ళాడేసి జామ్మని 'హనీమూన్ ట్రిప్' వెయ్యాలన్న ఉద్దేశ్యంతో నా ప్రమేయం లేకుండా నా పెళ్ళి జరిపించాడు యిడియట్!' శాంతిప్రియ నిజంగా అవి మనసా అంటున్న మాటలు కావని మాధవరావుకు తెలుసు. 'అమ్మా మహాతల్లీ! సాక్షాత్తూ కలహప్రియుడైన ఆ నారద మహామునికి చెల్లెలవయిన నీకు 'శాంతిప్రియ' అన్న నామకరణం ఎలా జరిగిందో కదా?' వస్తున్న నవ్వును కొంచెగా బిగపట్టుకొంటూ 'ప్రియా! మరీ అంతగా వాడిని తూర్పారబట్టకు. నిజం ఎంతో నీకూ తెలుసు! పాపం! వాడే పెళ్ళి చెయ్యకపోతే నీకు ఇంతటి గుణవంతుడు మొగుడువచ్చి ఉండేవాడా?



నేను మెతకవాడిని కాబట్టే నీ ఆటలు యిలా సాగుతున్నాయి ప్రియా!' అక్కడికి తనెంతో అవమాయకుడైనట్టు ఫోజు పెట్టాడు మాధవరావు.

మనిషి మూడ్‌లో లేకపోవటంవల్ల భర్త పరిహాసానికే అన్నా శాంతిప్రియ అహం దెబ్బతింది. వివిధ భావాలు రంగరించిన మాహాకటి చూసి శాంతిప్రియ నిర్లక్ష్యంగా మంచం బరబరా జరుపుకొని ముసుగు తన్ని పెట్టింది.

'నా శాంతి యిక ఎప్పటికీ నాదే' మనసులో పదపదే అనుకొన్నాడు మాధవరావు. ఏదో తెలియని తృప్తి అతని గుండెల్లో చోటుచేసుకొని ఆ రాత్రి మాధవరావుని తీయని కలల డోలికలో ఊగించింది.

* * *

'శాంతీ! ఏమిటా పెంకితనం? లేవిరా!' శాంతిప్రియ చెయ్యిపట్టి లాగుతూ ముందలించింది రాధ.

'నేను రాను రాధా! మీరందరూ వెళ్ళిరండి. ప్లీజ్!' మంచానికి మరింత అతుక్కుపోతూ అంది శాంతిప్రియ.

'శాంతీ! నువ్విలా మొండితనం చేసావంటే మాధవరావుకు నిజం చెప్పేయాల్సి ఉంటుంది. ఆ తరువాత నన్నని లాభం లేదు.' పట్టుకున్న చెయ్యి వదిలిపెట్టి శాంతిప్రియ ప్రక్కలో కూర్చుంటూ బెదిరింపుగా అంది రాధ.

'రాధా! నామీద ఒట్టే! చెప్పావంటే' వర్షించటానికి సిద్ధంగా ఉన్నాయి శాంతిప్రియ కళ్ళు.

'పిచ్చిపిల్లా! లేనిపోని అనుమానాలతో ఎందుకు అలా అనవసరంగా బాధపడ్తావు? మాధవరావు ఎటువంటివాడో నాకు తెలియదూ! నాలుగేళ్ళు క్లాస్‌మేట్‌గా ఉంటేనే అతని స్వభావం నాకు అర్థమయిందే! మరి నువ్వు సంవత్సరనుంచి అతని అర్ధాంగిగా ఉంటూ కూడా యింతేనా అతన్ని అర్థంచేసుకొంది?' శాంతిప్రియ తలను ప్రేమగా నిమురుతూ రాధ 'శాంతీ! ఈ వార్త తెలిస్తే మాధవరావు నిజంగా చాలా సంతోషిస్తాడు. సంతోషించలేని సంకుచిత మనస్తత్వం కాదతనిది.' అనునయంగా చెప్పసాగింది.

'నీకు తెలియదు రాధా! మగవాళ్ళు ఎప్పుడూ తాళికట్టిన భార్య తమకి అన్నివిధాల క్రిందే ఉండాలని కోరుకొంటారు. ఆదర్శభావాలు ఉన్నాయని చాటుకోవటానికి బయటికి మాత్రం భార్యల పురోగతిని హర్షిస్తున్నట్టు ప్రవర్తిస్తారు. కానీ, రోజులు గడుస్తున్నకొద్దీ వారిలో తెలియకుండానే ఒకవిధమైన యిన్‌ఫీరియార్టీ కాంప్లెక్సు బయల్దేరుతుంది!' శాంతిప్రియ మాటలకు అడ్డువస్తూ 'అయితే మాధవరావు కూడా

# రికెట్సు

*** పి. రమేష్ నారాయణ**

ఆర్థికంగా వెనుకబడ్డ దేశాల్లోని 45—60 శాతం శిశువులు ముఖ్యంగా బలయ్యే ఘోరవ్యాధుల్లో 'రికెట్స్' ఒకటని ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులు గావించిన సర్వేలు తేల్చాయి. శీతల దేశాల్లోను, బలవర్ధకమయిన పోషకాహారం లభ్యంకాని దేశాల్లోను ఈవ్యాధి లక్షణాలు రకరకాలుగ వ్యక్తమవుతూంటాయి. అలాంటివి క్రేనియో టేబిస్, రాచిటిక్ రోజరీ, ఎపిఫైసియల్ ఎన్‌లార్జిమెంట్, థొరాసిక్ డిఫార్మిటీ ఇత్యాదులు. ఈ పదజాలాన్ని సరళంగా దయ్యంలాంటి పెద్ద తలా దొడ్డికాళ్ళు, ఉబ్బెత్తయిన రొమ్ము, గొంతు మరియు ముక్కుల్లో దుర్మాంసం పెరుగుదలా అని సామాన్య పరిభాషలో చెప్పుకోవచ్చు.

ఈ శిశువుల్లో దంతాలు ఆలస్యంగా రావటము కాళ్ళలో నిస్సత్తువ, నిద్రలో విపరీతంగా పట్టే చెమటలు, పెద్దగ గురకలు పెట్టటము లాంటి లక్షణాలు ఎక్కువగా వుంటాయి. శిశువులకు తగినంత సూర్యరశ్మి, తద్వారా డి విటమిన్, లభ్యంకాని పరిస్థితుల్లో పెరిగే రెండు సంవత్సరాల పిల్లల్లోనే అధికంగా ఈ వ్యాధి వస్తూంటుందని, అంతర్జాతీయ నిపుణుల విశ్వాసం. అంతేగాక పసిపిల్లల ఆహారంలో కాల్షియం లవణాల ప్రమాణము, ప్రోటీను కెలోరీల శాతము, కాల్షియం— భాస్వరం పదార్థాల నిష్పత్తులలో వుండే లోపము కూడా రికెట్స్ వ్యాధికి గల మరికొన్ని ముఖ్యకారణాలనవచ్చు.

అంతేగాక హైపర్ థైరాయిడిజం రోగుల్లో వ్యక్తమయే రికెట్స్ లాంటి ఎముక వ్యాధులకు ముఖ్యకారణం డి విటమిన్ లోపమేనట. ఈ అంశాన్ని లండన్‌లోని రాయల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ స్కూల్ ఎండోక్రైనాలజీ మరియు డయాగ్నస్టిక్ రేడియాలజీ విభాగానికి చెందిన వైద్యశాస్త్రజ్ఞులు ఉడ్‌హవున్, డోయల్ మరియు డాప్కిన్‌లు 'లాన్సెట్' అన్న శాస్త్రీయ పత్రికలో 1971, ఆగస్టు నెలలో వెల్లడించారు.

1970 నందు ఉత్తరాఫ్రికాలో గావించిన ఒక సర్వే రిపోర్టుల ఆధారంగా రికెట్స్ వ్యాధిగల శిశువులు ముఖ్యంగా న్యుమోనియా, బ్రాంకయిటిస్ లాంటివాటికి కూడా బలవుతున్నారని తేలింది. బడిపిల్లల్లో నేడు వ్యక్తమయ్యే అవిటితనాలకు వారి బాల్యంలోని రికెట్సు వ్యాధులే కారణమని వైద్యబృందాల విశ్వాసం. ఈ వ్యాధి సూర్యరశ్మి ఎల్లప్పుడు అధికంగా సోకే అత్యుష్ణ మండలాల్లోను, చేపలను ఆహారంగా సమృద్ధిగా తినే ప్రాంతాల్లోను అపురూపమే. అంతేగాక జీవనప్రమాణం అధికంగా వుంటూ, మంచి పోషక పదార్థాలను శిశువుల ఆహారంలో ఉపయోగించగలిగే అమెరికా, కెనడా, రష్యా, జపాన్, పశ్చిమ యూరోపు దేశాల్లో కూడా ఈ వ్యాధి తక్కువగ వుంటుంది.

ఎముకల్లో డి విటమిన్ లోపం వల్ల వచ్చే శిశు వ్యాధి లక్షణాలు 'ఆస్టియో మలేసియా' అన్న రూపంలో పెద్దలకు కూడా రావచ్చు. ఈరకం వ్యాధి ముఖ్యంగా ముస్లిం దేశాలకు చెందిన స్త్రీలలో అధికంగా వుంటుంది. దీనిక్కారణం బురఖాలు కప్పుకోవటం వల్ల వీరికి సూర్యరశ్మి కావలసిన ప్రమాణాల్లో సోకే అవకాశాలు లేకపోవటమేనట.

రికెట్స్ వ్యాధికి సంబంధించిన ఆసక్తికరమయిన విషయాలను ఆంగ్లశాస్త్రజ్ఞుడగు డాక్టర్ ఫ్రాన్సిస్ ఐవాన్ హ... ఇటీవలే వెలుగులోనికి తీసుకరాగలిగారు. మానవ పరిణామంలో కోతులకు, మానవులకు మధ్యవర్తిగ భావించబడే నియాండర్తాల్ మానవజాతి చూపించే పొడుగాటి కాళ్ళు, వంగిన శరీరం లాంటివి నిశ్చయంగా రికెట్సు వ్యాధి లక్షణాలేనని ఆయన పరిశోధనలు నిర్ధారించాయి. సుమారు 35 వేల సంవత్సరాల పాటు భూమండలంపై జీవించిన ఈ దశ మానవుడు 'డి' విటమిన్ లోపించిన నత్తగుల్లలు, శాకాహారం పైనే జీవిత పర్యంతము ఆధారపడటమే గాక వెలుతురు సరిగా సోకని గుహల్లో వాడు నివసించటము దీనికి ముఖ్యకారణమని ఆయన దృఢమయిన అభిప్రాయం. (సైన్స్ డైజెస్ట్ ఫిబ్రవరి, 1971.)

అందరి మగవాళ్ళలాంటివాడే అతనూ! అలా అనుకొన్నప్పుడు అతనిలో ఏం చూచి నువ్వు ప్రేమించావు? పెళ్ళాడావు?' కోపంగా నిలదీసింది రాధ. విన్నాళ్ళుగానో అవుకొంటున్న కన్నీటి ప్రవాహం ఒక్కసారి కట్టలు తెంచుకొంది. రాధ ఒడిలో తల దూర్చి కరువుతీరా ఏడ్చింది శాంతిప్రియ. రాధకు నవ్వాలో, ఏడ్వాలో తెలియక మౌనంగా ఉండిపోయింది. అన్నుని సమక్షంలో అన్నాళ్ళుగా పేరుకొన్న ఆవేదన అశ్రురూపంలో బయటపడి శాంతిప్రియను తేలిక పర్చింది.

'వదినా! మాధవ్ నన్ను అర్థం చేసుకోలేనంత సంకుచితుడు కాదు ఎన్నోసార్లు నిజం చెప్పేయాలని తహతహలాడాను. కానీ 'విజయ జ్ఞాపకం' నన్ను వెంటవే ఆ ప్రయత్నంమంచి విరమింపజేసేది.'

'పిచ్చి శాంతీ! ఈలోకంలో అందరూ విజయలాంటి అభాగ్యులే ఉంటారా? విజయ అదృష్టం బాగుండక కఠిన హృదయుడైన రావూరావు పాలిటపడింది. విధివైపరీత్యం వల్ల ఆమెలోని అనమానమైన 'కళ' పరిమళాలు వెదజల్లక ముందే వాడిన కుసుమమైంది. కానీ, మాధవ్‌లాంటి సహృదయుడు నీకు తోడునీడగా లభించినప్పుడు కూడా నీలో ఎందుకీ అర్థంలేని అనుమానాలు బయల్దేరుతున్నాయి అర్థం కావటం

# విడిన మబ్బు తెరలు

లేదు. మా శాంతిప్రియ ఎప్పటికీ అదృష్టవంతురాలే!' రాధ శాంతిప్రియ నుదుటిపై ముద్దు పెట్టుకొని లేచి నుంచుంది.

'నీలాంటి మనసెరిగిన స్నేహితురాలు, అమ్మను మరిపించే మంచి వదినగా లభించిన తరువాత నేనెలా దురదృష్టవంతురాల్ని అవుతాను?' చాలా రోజులకు శాంతిప్రియ మనస్ఫూర్తిగా నవ్వింది.

'మా శాంతి ఎప్పటికీ యిలా నిండుగా నవ్వుతూనే ఉండాలి!' మరదలి చేయి పట్టుకొని క్రిందకు తీసుకు వచ్చింది రాధ.

'శ్రీధరంబాబూ, చిన్నయ్యగోరూ యిప్పుడే బయటికి పోయిండ్రమ్మా!' అడగకుండానే సమాచారం అందజేసాడు నౌఖరు కుర్రాడు.


శాంతిప్రియ మొఖం కడుక్కుని, చీర మార్చుకుని వచ్చి 'రాధా! అలా తోటలోకి వెళ్ళి కూర్చుందాం రా!' అంది. స్నేహితురాళ్ళిద్దరూ మల్లె పందిరి క్రింద చాప పరుచుకు కూర్చున్నారు.

'రాధా! నేను రమ్మని లెటర్ రాసిన వారం రోజులకా వచ్చేది?' కోపం నటిస్తూ శాంతిప్రియ మల్లె మొగ్గలను మాలగా కట్టసాగింది.

'నన్నేం చేయమంటావు శాంతి! మీ అన్నయ్యకే తీరిక దొరకలేదు! పెద్ద డాక్టరుగా మరి!' రాధ మాటలకు శాంతిప్రియ నవ్వేస్తూ 'అబ్బో! మా అన్నయ్య మాటలు బాగా వంటపట్టినట్లున్నాయే?' మాలను కట్టడం ఆపి కొంటెగా అంది.

'అది సరే శాంతీ! 'పంకజ్' విషయంలో ఘర్షణపడ్డ రాత్రినుంచి మాధవ్ ఒక్కసారి కూడా నిన్ను పలకరించలేదా? సిగ్గు పడకుండా, అభిమానపడకుండా చెప్పు!' క్రిందికి దించుకొన్న శాంతిప్రియ మొఖాన్ని ఎత్తి పట్టి లాలనగా అడిగింది రాధ.

'పలకరించారు! మూడు రోజులు నాతో మాట్లాడించాలని కూడా ప్రయత్నించారు; కానీ, నేనే ఆయన చేరువవ్వాలని ప్రయత్నిస్తున్నకొద్దీ దూరంగా జరగ సాగాను. చివరికి మాధవ్ విసిగిపోయి నేననే మనిషిని ఒకర్తిని యింట్లో ఉంటున్నానని మరిచిపోయి ప్రవర్తించసాగారు. అప్పుడు తెలిసింది నాకు మనుషులు కొంతకాలం దూరంగా ఉంటేనే కానీ మమతలు పెరగవని. పశ్చాత్తాపంతో యిప్పటిలా మాధవ్‌తో చనువుగా ఉండాలని, ఆయనెంత విసిరికొట్టినా వెంటపడ్డాను. ఈసారి బెట్టు చూపించటం అతని వంతు అయింది. నా సహనం పూర్తిగా నశించిన తరువాత, మళ్ళీ నా అహం దెబ్బతింది. ఆయనకు పట్టకపోతే నేనెందుకు పూసుకు తిరగాలన్న నిశ్చయంతో నేనూ దూరంగా ఉండ సాగాను. యిద్దరి మధ్యా మాటలు లేకుండానే మరో పది రోజులు గడిచిపోయాయి. ఉన్నట్లుండి ఒక రోజు ఆకస్మాత్తుగా 'పిక్చర్‌కి వెళ్దాం! రెడీ కమ్మన్నారు!' ఆయన మాట్లాడటం లేదన్న కోపంకొద్దీ 'నేను రాను!' అని ఖచ్చితంగా చెప్పేశాను. ఎందుకు రావని ఆయన సౌమ్యంగానే అడిగారు. ఆయన మెత్తబడుతున్నారన్న భ్రమకొద్దీ నాలోని అహం మరింత విజృంభించింది! 'మీరు రమ్మన్నప్పుడల్లా రావటానికి, వద్దన్నప్పుడు పడి ఉండటానికి నేనేమీ గంగిరెద్దును కాను' ఉక్రోషంగా జవాబిచ్చాను. నా సంగతి బాగా తెలిసి ఉండి కూడా మాధవ్ నన్ను వదిలి పెట్టకుండా 'అయితే నీకూ సొంత అభిప్రాయాలున్నాయన్న మాట!' అంటూ రెట్టించేసరికి నాకు తిక్క రేగి 'ఏం నేను మాత్రం మనిషిని కానా? మీరు లేకపోతే బ్రతకలేననుకొంటున్నారేమో? యిప్పటికంటే హాయిగా బ్రతక



శిలనో అంటూ పెడసరంగా జవాబిచ్చాను. మాధవ్ వెళ్లిపోయిన తరువాత నేనా రాత్రి వింతగా ఏడ్చానో?" శాంతిప్రియ రాధ వంక చూస్తూ తిరిగి మొదలు పెట్టింది. 'మర్నాటి ఉదయం 'ప్రియా! నేను నిన్ను మనసారా ప్రేమించాను. ప్రేమ విశ్వాసంనుంచి జనియించి, ఆశలతో జీవించి, చివరకు త్యాగంతో ముగుస్తుందన్న సంగతి నీకూ తెలుసు. నువ్వెక్కడ ఉన్నా నీ సుఖమే నేను కోరుతున్నా! కానీ, ఒకప్పటి చనువు తీసుకొని చెప్తున్నందుకు ఏమను కోకు? అర్థంలేని అనుమానాలతో మనసు పాడుచేసుకోవటం మానేయి!'అని అన్నారు.' ప్రవాహంలా సాగిపోతున్న కథను ఆపింది శాంతిప్రియ. 'ఆఁ! తరువాత...' రాధ అన్న తరువాత శాంతిప్రియ మళ్లీ గొంతు సవరించుకొని మొదలుపెట్టింది. 'ఆయన్ని నే నెంతగా ప్రేమిస్తున్నానో ఆ రోజే నాకు తెలిసింది. అయిదేళ్లనుంచీ నాలో నిప్పులా మండుతున్న నిజాన్ని చెప్పేయాలన్న తలంపుతో వెళ్తున్న ఆయన్ని 'మాధవ్' అంటూ ఆర్తిగా పిలిచాను. కానీ రాధా! అప్పుడు మాధవ్ ఏమన్నాడో తెలుసా? "లాభం లేదు ప్రియా! విరిగిన మనసులు మళ్లీ కలవవు' మరుసటి రోజు ఉదయం "ప్రియా! శ్రీధర్ వచ్చి లాయర్ గోపాల్రావుతో మాట్లాడతాడు. అంతవరకూ ఓపిక పట్టు!' మాధవ్ విడాకులు కోరుతున్నాడని నాకు అర్థమయింది. ఆ రోజు అన్నమాటే ఈ రోజు వరకూ చివరి మాటగా నిలిచిపోయింది.' శాంతిప్రియ చెక్కిళ్ల మీద నుంచి అశ్రుబిందువులు జల జలా రాలిపోయాయి. చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకొంటూ 'శాంతీ! చేతులారా పండంటి కాపురాన్ని పంతాలకూ— పట్టుదలలూకూ పోయి బలి చేసుకొంటూరా? శ్రీధర్ మాధవ్‌కి నచ్చజెప్తాడన్న నమ్మకం నాకుంది. కానీ, మళ్లీ ఎప్పుడు నువ్వింత మూర్ఖంగా ప్రవర్తించనని మాట యివ్వు!' రుద్ధమైన కంఠంతో చేయి జాపింది రాధ.

'రాధా! నువ్వు కూడా నాదే తప్పంటావా?' జాలిగా చూసింది ప్రియ.

లేదన్నట్టుగా తలాడించి 'శాంతీ! నువ్వు కంటనీరు పెట్టడం నేను సహించలేను. అందుకే నా స్వార్థంకోసం అడుగుతున్నాను.' శాంతిప్రియ తన చేతిలో వేసిన చెయ్యిని


నమ్మకమైన

ఐటెక్స్ సౌందర్య సాధనములు

నాకిష్టం, నేను వాటినే ఉపయోగిస్తాను.

జయ కౌసల్య




MFRS: ARAVIND LABORATORIES, MADRAS-33

GP-AL-4

కే. టి. కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్ మాయిల్ మందు"



నల్లరంగు, యెర్రరంగు, పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు

*దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి*

వివరములకు

సిద్ద డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

నిర్లిప్తంగా హాస్యంగా ఉడికింపుగా చూసింది.

'రాధా! చీకటిపడింది. లోపలికి వెళ్దాం పద!' లేచిన రాధ జడలో మల్లెల మాల తురిమి నవ్వింది శాంతిప్రియ. తడారని ఆమె కళ్ళు నవ్వుతున్నప్పుడు వింతగా మెరిసాయి. యిద్దరూ హాల్లోకి ప్రవేశిస్తుంటే—

'నాకు తెలియదురా! మాధవ్! శాంతికి నిజం చెప్పేస్తాను! యిలా మాట మాటకీ మీరు చిన్నపిల్లలా రివర్స్ రచయితలు గూర్చి పోట్లాడుకోవటం సిల్లీగా ఉంది.'

శ్రీధర్ మాటలు అర్థంకాక స్నేహితురాళ్ళిద్దరూ మొఖాలు చూచుకొన్నారు. తలుపు దగ్గర చప్పుడవడంతో శ్రీధర్ రాధ వైపు తిరిగి, చెల్లెలు చూడకుండా కళ్ళతోనే ఏవో సంజ్ఞలు చేసాడు. అర్థం చేసుకొన్న రాధ పక పకా నవ్వుతుంటే శాంతిప్రియ, అయోమయంగా చూసింది.

ఆ రాత్రి ఆరుబయట మంచా లేసుకొని పడుకొన్నవారిలో ఏవేవో భావతరంగాలు కదిలాయి. నలుగురి మనసులు, నాలుగు రకాలైన ఆలోచనా కెరటాల్లో కొట్టుకు పోతున్నాయి.

'ఛ! నేనెంత తెలివితక్కువగా ప్రవర్తించాను. శాంతిప్రియ మనసు అర్థంచేసుకోకుండా ఎంత నిజాన్ని కప్పిపెట్టాను. పరిహాసానికి అన్నది ప్రళయంగా మారదూ కదా? 'పంకజ్'ని విమర్శిస్తే కోపం తెచ్చుకొంటుంది కానీ. 'పల్లవి' గురించి రోజులు తరబడి నేను మాట్లాడినా, ఎప్పుడైనా ఆ ప్రియకళ్ళల్లో అమాయ తొణికిసలాడిందా? కాస్త పెంకిది అన్నమాటేగానీ, శాంతి మనసు నిజంగా వెన్నలాంటిది. ఆ రోజు పాపం ఎంత బాధపడిందో! రేపు వీలాగయినా, ఆ విడాకులు అవి హాస్యంగా అన్నానని క్షమాపణ కోరి దగ్గరికి తీసుకోవాలి' ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకొన్నాడు మాధవరావు.

'రేపు వచ్చే వీక్లీతో 'పంకజ్—పల్లవి'ల సీరియల్స్ ముగుస్తాయి. ప్రొద్దున్నే లేచి పత్రిక కొనితేవాలి. శాంతి 'పంకజ్' రచనమూ, మాధవ్ 'పల్లవి' రచననూ, తన్మయత్వంతో చదువుతూ, పేజీలు తిరగేస్తూ—' తేలికైన మనసుతో గుండెల

# విడిన మబ్బు తెరలు

నిండా హాయిగా గాలి పీల్చుకొన్నాడు, శ్రీధర్.

'రేపు వీలాగయినా మాధవ్‌తో మాట్లాడాలి. తెలిసిన తరువాత ఏమంటారో? ఏది ఏమైనా, ఆత్మాభిమానానికి పోయి నా మాధవ్‌ని వదులుకోలేను. మాధవ్ యిష్టప్రకారమే నడుచుకోవాలి!' మనసులోనే నిర్ణయాలు చేసుకొంటూ ప్రక్కకి వత్తిగిల్లింది శాంతిప్రియ.

'రేపు ఆనేరోజు వీళ్ళ వెలుగులు వెలికొని వస్తుందో కదా! సినిమా వాళ్ళకు అభిమానసంఘాలు ఉంటాయి కానీ, రచయిత(త్రి)లకుకూడా యిలాంటివి ఉంటాయని ఎరుగను సుమా! అసలు వింత ఏమిటంటే అభిమాన రచయిత(త్రి) ప్రెస్టేజిని పెంచటానికి శాంతి—మాధవ్‌లు వింతదూరం వచ్చారు!? నిజంగా ఎక్కడా కనీ, వినీ, ఎరుగని వింత అనుభవం! అయినా శ్రీధర్‌కికూడా చెప్పకుండా దాచి పొరపాటు చేసానేమో! తెలిసిన తరువాత ఏం ప్రెజంట్ యిస్తారో!?'—రాధ.

* * *

'రాధా! శ్రీధర్ ఏడి?' మరునాటి రోజు ఉదయం స్నానం చేసివస్తూనే అడిగాడు మాధవరావు.

'ఏదో పత్రిక తేవాలంటూ బయటికి వెళ్ళారు!' పేపరులోంచి తల ఎత్తకుండనే జవాబిచ్చింది రాధ.

'అరెరె! ఈసారి పత్రికతో పల్లవి సీరియల్ ముగుస్తుంది. ఆ సంగతే మర్చిపోయాను' అంటూ మాధవరావు హడావుడిగా 'రాముా! రాముా!' అంటూ కేకేసాడు కొంపలు ఏవో మునిగిపోతున్నట్టు!

'రామూని పత్రిక తెమ్మని బజారుకు పంపినట్టుంది శాంతి!' తాపీగా సమాధానమిచ్చింది రాధ.

'ఓహో! ఈ వారంతో 'పంకజ్' సీరియల్ కూడా సమాప్తమవుతుంది' అన్న ఆలోచన రాగానే మాధవరావు పెదవులపై చిన్న దరహాసం వెలువడింది!

'రాధా! కాఫీ!!' అంటూ శాంతిప్రియ ట్రేలో నాలుగు కప్పులు కాఫీ తీసుకువచ్చి టేబిల్ మీద ఉంచింది.

రాధ ఒక కప్పులో పంచదారవేసి, కలిపి మాధవరావుకు అందించింది. యింతలో శ్రీధర్ వీధి గుమ్మంనుంచి, రాము పెరటివైపునుంచి వచ్చి 'పత్రిక'లు టేబిల్ మీద పడేశారు. శాంతి — మాధవ్‌లు ఆత్రంగా వాటిని అందుకొన్నారు. రాధ శ్రీధర్‌కి కాఫీ కలుపుతూ మాధవరావుని క్రీగంట పరీక్షించ సాగింది. శ్రీధర్ కాఫీ సిప్ చేస్తున్నాడన్న మాటేగానీ, అతని దృష్టంతా శాంతిప్రియ మీదే ఉంది. పావు గంట గడిచింది. శాంతి—మాధవ్‌లు విన్నో భావాలను మొఖంలో ప్రతిఫలింపజేస్తూ కుతూహలంగా చదివేస్తున్నారు. మరో అయిదు నిమషాలు గడిచాయి. నవలలను పూర్తిజేసి శాంతి—మాధవ్‌లు ఒకరినొకరు ఆశ్చర్యంగా చూసుకొంటూ నిమషాలు దొర్లిపోయసాగారు. ఆ చూపుల్లో ఆశ్చర్యం, ఆనందం, కోపం, సంతోషం యింకా మాటలకు అందని విన్నో భావాలు యిమిడి ఉన్నాయి.

రాధ ఆశ్చర్యంగా శాంతిప్రియ చేతిలోని పత్రికలోకి తొంగి చూసింది. 'హుందాగా, చిరునవ్వుతో, నిండుగా కనిపించింది మాధవ్ ఫోటో! ఫోటో క్రింద 'పెట్టుపేరు 'పంకజ్' పుట్టు పేరు మాధవరావు' విశ్లేషక్కరాలైంది రాధ. శాంతి పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉంది.

'ఏరా మాధవ్! సీరియల్ అయిపోయిందా? పద అలా బయటికి వెళ్దాం!' అంటున్న శ్రీధర్ కళ్ళకు, చీరలో నిండుగా, అందంగా ఉన్న శాంతి ఫోటో కనిపించి దిమ్మెత్తిపోయాడు. 'పల్లవి అన్న పేరుతో రచనలు చేస్తున్న ప్రసిద్ధ వర్ధమాన రచయిత్రి శ్రీమతి శాంతిప్రియా మాధవరావు!' కలయా! వైష్ణవ మాయయా! అవాక్కయిపోయారు మాధవరావు — శ్రీధర్‌లు.

స్తబ్దత పేరుకొన్న వాతావరణానికి చైతన్యం పోస్తూ రాధ 'భలే! మా బావగారు యింత గొప్ప రచయితలై ఉండి మా శాంతిప్రియనే నవల్ చేస్తున్నారన్న సంగతి తెలియనే తెలియదే!' కిల కిలా నవ్వుతూ అమాయకత నటించింది.

'రాధా! శాంతి రచయిత్రి అని నీకు ముందే తెలుసా?' మాధవ్ — శ్రీధర్‌లలో కదలిక వచ్చింది.

'ఓఁ బాగా తెలుసు! బి. ఏ. ఫస్ట్‌లో ఉండగానే శాంతి కథలు వ్రాయటం మొదలు

పెట్టింది. ఈ సంగతి తెలిస్తే మీరు చదువు ఎక్కడ పడవ ఎక్కుతుందోనంటూ కోప్పడతారని తెలియకుండా ఉండటానికి 'పల్లవి' అన్న పేరు 'అడాప్ట్' చేసుకొంది. మాధవ్‌కి కథలు రాసే భార్యలు అంటే యిష్టమో, కాదో! అన్న అనుమానంతో మాధవ్‌ని వదులుకోలేక, నన్ని విషయం మీ యిరువురికీ చెప్పనివ్వకుండా వాగ్దానం తీసుకొంది!' ఊపిరి తీసుకుంటూ టూకీగా చెప్పింది రాధ.

'సరే! యిక నేనొక కథ చెపుతాను వినండి!' శ్రీధర్ సెక్రెట్‌ని తనవిగా చేసుకొంటూ మొదలుపెట్టాడు. 'మాధవ్‌కూ నాకు బాగా పరిచయం కుదిరిన తర్వాత ఒకరోజు తను కథలు రాసే 'వెంకట్


## ...ఇంక ఇప్పుడు!




**ఈ తలనొప్పి మాత్ర మాత్రమే కలిగి ఉంది — హెచ్చు శక్తి + రక్షణ**

హెచ్చు శక్తి ఎందుకంటె, అవేదన్ ప్లస్‌లో బాధను తొలగించే అదనపు పదార్థములు ఉన్నాయి. అవి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా, ఉపశమనమును కలిగిస్తుంది.

రక్షణ ఎందుకంటె, అవేదన్ ప్లస్‌లో చాల కాలము వాడినా హానికరమైన చెడు ఫలితములను కలిగించే పదార్థములు ఏవీ లేవు.

**తలనొప్పి, జలుబు, ఫ్లూ, ఒంటి నొప్పి, పంటి నొప్పి మరియు ఋతుస్రావ రోగాలలో**

**అవేదన్ ప్లస్‌ను వేసుకోండి.**

మోతాదు: ఒకే ఒక బిళ్ల చాలును (నొప్పి తీవ్రముగా ఉంటే రెండు బిళ్లలు వేసుకోండి).

20 బిళ్లల కుటుంబ ప్యాకులో కూడ లభిస్తోంది.

Shilpi HPMA-8ATB Tel

SQUIBB® SARABHAI CHEMICALS avedan® plus

ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని ఉపయోగదారులు కరంచంద్ ప్రేమ్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్.

పిన్న విషయం వెల్లడించాడు. 'అయితే మరీ మంచిది! మా శాంతి నిన్నింకా బాగా లైక్ చేస్తుంది, ఐ హోప్ ఏ పీస్ ఆఫ్ గుడ్ న్యూస్ ఫర్ హర్ టు డే!' అని నేనన గానే వీడు కంగారుపడుతూ 'వద్దు! శ్రీధర్ ఈ విషయం శాంతికి చెప్పవద్దు. నువ్వు ప్రేమిస్తున్న రాధకుకూడా చివరికి చెప్ప వద్దు' అంటూ ప్రాధేయపడ్డాడు. నేను కారణమడిగితే 'ఎందుకో నాకు సిగ్గు; తరువాత పెళ్ళి కుదిరినప్పుడు నేనే చెప్తాను!' అని గునిసాడు. సరే వాడికోరిక ఎందుకు కాదనాలని నేనూ తటస్థంగా ఊరుకొన్నాను. కానీ, యిలా చూస్తూ కూర్చుంటే పరిస్థితులు విషమిస్తున్నాయని తెలిసింది. అందుకే మాధవ్‌మీద 'పిటీ' ఉన్నా, ఊరు

# వీడిన మబ్బు తెరలు

కోలేక నాలుగురోజుల క్రితం వాడి ఫోటోనూ వివరాలతోసహా పత్రికకు పంపాను.' మాధవ్‌లోని రియాక్షన్‌ను చూస్తూ ముగించాడు శ్రీధర్.

'అయితే నా ఫోటోను — వివరాలనూ పంపే శ్రమ నువ్వు తీసుకొన్నావా రాధమ్మా!' శాంతిప్రియ రాధను కళ్ళతోనే 'ఉండు! నీ పని చెప్తా' అన్నట్టు చూసింది.

'మరేనమ్మా! చిటి తల్లీ! విరహ వేదనలో వేగిపోతూ, ఈ నెలరోజుల్లో నువ్వు రాసిన జాబులు చదివి, నా జాలి గుండె కరిగి నీరైపోయింది. అసలు పత్రిక వాళ్ళు నిర్వహించిన పోటీలో పంకజంతో బహుమానం పంచుకొన్నప్పుడే నేనీ విషయం, మీ అన్నయ్యా! లేదా మాధవ్‌కైనా చెప్పేయాలనుకొన్నాను. కానీ నీకిచ్చిన వాగ్దానం కట్టి పడేసింది. యిక్కడి మీ ప్రవర్తన చూచాక, పరిస్థితులను అర్థం చేసుకొని, యిచ్చిన వాగ్దానంకంటే యిచ్చే తీయని భవిష్యత్తే ముఖ్యమనిపించి ఈ పని చేసాను. ఏం తప్పా!' దబాయించింది రాధ.

మాధవరావు శాంతిప్రియను ఆప్యాయంగా చూడటం, శాంతిప్రియ అపవ్యసరంగా బుగ్గల్ని ఎరుపుచేసుకొంటూ చూపులు మరల్చుకోవటం గమనించి 'అబ్బే! లాభం లేదు శ్రీధర్! మన ఉనికే పూర్తిగా మర్చిపోయారు. మనమలా షాపింగ్‌కి వెళ్ళొచ్చేలోపలైనా వీళ్ళు ప్రేమసాగరంలోంచి తేరుకుంటే అదృష్టవంతులవుతాము.' రాధ చిగతాళి పట్టించింది.

'వర్షమాన కథకుల్లారా! అటు చూడండి! మబ్బుతెరలు ఎలా వీడిపోతున్నాయో! అలా అలా తేలిపోతున్న, ఆ జలతారు జరీ వెండిమబ్బులమీద ఒక కథ రాస్తూ కాలక్షేపం చేయండి, మేమొచ్చేదాకా!' శ్రీధర్ కొంటెగా అంటూ రాధ చెయ్యిపట్టుకొని బయటికి వెళ్ళిపోయాడు.

సిగ్గుల మొగ్గలా ముగ్ధమనోహరంగా ఉన్న శాంతిప్రియను చూచి మాధవరావు 'కళ్ళతోనే ఆరాధిస్తూ, మనసులోనే పూజించుకొంటూ, పలుకుకై తపిస్తూ, నవ్వుతూ రమ్మన్నట్టు చేతులు అర్థిగా చాపాడు. తడిసిన చెక్కిళ్ళతో శాంతిప్రియ ఒక్క ఉదుటన వచ్చి భర్త చేతుల్లో వాలిపోయింది.

'కళ్ళల్లో నిలిచిన ఆరాధ్య దైవాన్ని, నా మదిలో విరిసిన పంకజంతో నిత్యం పూజిస్తాను!' అస్పష్టంగా గొణిగింది శాంతిప్రియ.

'నా జీవనరాగానికి పల్లవియయిన నా ప్రియ తప్పకుండా నా బ్రతుకు వీణపై ఆనంద — మాధుర్యాల 'సరిగమలు' పలికిస్తుంది.' మాధవరావులో ఉవ్వెత్తున లేచిన ప్రేమకెరటం శాంతిప్రియను పూర్తిగా తనలోకి తీసుకొంది. బయట మబ్బుతెరలు వీడిన ఆకాశం వారిని మనసారా దీవిస్తున్నట్టు నిర్మలంగా ఉంది. ●

